
చీమకుర్తి: ట్యాబ్‌లను పంపిణీ చేస్తున్న బూచేపల్లి వెంకాయమ్మ


చీమకుర్తి: వెంకాయమ్మను సత్కరిస్తున్న గరల్స్ హైస్కూలు టీచర్‌లు

ట్యాబ్‌లతో విద్యాభివృద్ధి

● విద్యార్థులకు ట్యాబ్‌లను పంపిణీ చేసిన జెడ్పీ ఛైర్‌పర్సన్ బూచేపల్లి వెంకాయమ్మ

చీమకుర్తి: ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి ప్రభుత్వ పాఠశాలల్లో కార్పొరేట్ స్థాయి విద్యాప్రమాణాలకు కృషి చేస్తున్నారని జిల్లా పరిషత్ ఛైర్ పర్సన్ బూచేపల్లి వెంకాయమ్మ అన్నారు. సోమవారం చీమకుర్తిలోని జిల్లాపరిషత్ బాలికల ఉన్నత పాఠశాలలో 8వ తరగతి విద్యార్థులకు మంజూరు చేసిన ట్యాబ్‌ల పంపిణీ కార్యక్రమంలో మాట్లాడారు. నాడు - నేడు పేరుతో ప్రభుత్వ పాఠశాలల్లో కల్పిస్తున్న మౌలిక వసతులతో పాఠశాలల రూపురేఖలే మారిపోయాయన్నారు. ట్యాబ్‌ల ద్వారా సాంకేతిక పరిజ్ఞానంతో నాణ్యమైన విద్యాప్రమాణాలను మెరుగుపరచుకోవడానికి దోహదపడుతుందని విశ్వాసం వ్యక్తం చేశారు. అనంతరం విద్యార్థులకు ట్యాబ్‌లను పంపిణీ చేశారు. తదుపరి బూచేపల్లి వెంకాయమ్మతో పాటు మున్సిపల్ ఛైర్‌పర్సన్ గోపురపు రాజ్యలక్ష్మి, జెడ్పీటీసీ వేమా శ్రీనివాసరావు, ఎంపీపీ యద్దనపూడి శ్రీనివాసరావు, వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ పమిడి వెంకటేశ్వర్లు, మాజీ మున్సిపల్ ఛైర్మన్ చల్లా అంకులను సత్కరించారు. కార్యక్రమంలో మున్సిపల్ వైస్ ఛైర్‌పర్సన్ ఎస్.మాణిక్యం, పట్టణ వైఎస్సార్ సీపీ కన్వీనర్ క్రిష్టిపాటి శేఖరరెడ్డి, కౌన్సిలర్లు బీమన వెంకట్రావు, తప్పెట బాబూరావు, కంజుల ప్రతాప్‌రెడ్డి, గోపురపు చంద్ర, షేక్ ఖాదర్ బాషా, హెచ్‌ఎం వీరాస్వామి, టీచర్‌లు స్వరూపారాణి, రాధామాధవి, వసంత భవానీ, అంజలి, స్వరూపావాణి, నాగరాజకుమారి, జెట్ల రవికుమార్, సీహెచ్ జయప్రద, జి.లక్ష్మి, ముంతాజ్ పాల్గొన్నారు.

ఒంగోలు సబర్బన్: నగరంలోని 16వ డివిజన్‌లోని బాలాజీ నగర్ మున్సిపల్ ప్రాథమిక పాఠశాలలో సోమవారం విద్యార్థులకు ట్యాబ్‌లను ఒనూడా చైర్మన్ శింగరాజు మీనా కుమారి వెంకట్రావు అందజేశారు. ఈ సందర్భంగా మీనాకుమారి వెంకట్రావు మాట్లాడుతూ ప్రతి విద్యార్థి ఉన్నత చదువులే లక్ష్యంగా రాష్ట ప్రభుత్వం పనిచేస్తోందన్నారు. నాడు-నేడు పథకం కింద స్కూళ్లను ఆధునీకీకరించటంతో పాటు విద్యార్థులకు మధ్యాహ్నం జగనన్న గోరుముద్ద పథకాన్ని ప్రవేశపెట్టారన్నారు. ప్రభుత్వ బడులను ఆధునిక దేవాలయాలుగా తీర్చిదిద్దటంలో ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి దేశంలోనే అగ్రభాగాన ఉన్నారని వివరించారు. డివిజన్ కార్పొరేటర్ శ్రీరాం నాగభూషణం పాల్గొన్నారు.


బాలాజీ నగర్ పాఠశాలలో అందిస్తున్న ఒనూడా చైర్మన్ శింగరాజు మీనా కుమారి వెంకట్రావు


కొత్తపట్నంలో ట్యాబ్‌లు పంపిణీ చేస్తున్న సుజాత, తులసి, పద్మావతి, శ్రీదేవి, ఉపాధ్యాయులు

కొత్తపట్నం: ఆంధ్ర రాష్ట్రానికి సీఎం వైస్ జగన్‌మోహన్ రెడ్డి అయిన తరువాత విద్యలో విప్లవాత్మక మార్పులు తీసకొచ్చి, విద్యార్థుల్లో నూతన ఉత్తేజాన్ని నెలకొల్పి విద్యార్థులకు బంగారు భవిష్యత్ వేశారని ఎంపీడీఓ డాక్టర్ పి.సుజాత కొనియాడారు. స్థానిక బొమ్మిశెట్టి సీతమ్మ మెమోరియల్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 8వ తరగతి విద్యార్థులకు ట్యాబ్‌లు పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. హెచ్‌ఎం శ్రీదేవి అధ్యక్షత వహించారు. సుజాత మాట్లాడుతూ పేద విద్యార్థులు కార్పొరేట్ విద్యార్థుల కంటే మిన్నాగా చదవుకోవాలనే ఉద్దేశంలో సీఎం ట్యాబ్‌లు పంపిణీ చేశారన్నారు. బైజూస్ ద్వారా ఎన్నో రకాల విద్యను నేర్చుకోవడానికి అవకాశం కల్పించారన్నారు. ఎంఈవో-1 తులసికుమారి మాట్లాడుతూ వైస్ రాజశేఖరరెడ్డి పేద విద్యార్థులకు అనేక సదుపాయాలని చేయాలని అనుకున్నారని దురదృష్టవశాత్తు మరణిచండం వలన పథకాలు ఆగిపోయాయని తెలిపారు. ఎంఈవో-2 పద్మావతి మాట్లాడుతూ పేద విద్యార్థులు వెనుక పడకూడదని ఉద్దేశంలో ట్యాబ్‌లు పంపిణీ చేశామన్నారు. అనంతరం 246 మందికి ట్యాబ్‌లు పంపిణీ చేశారు. ఎంపీటీసీ సభ్యురాలు చలంచర్ల తిరుపతమ్మ,స్టాఫ్ సెక్రటరీ హరిబాబు, ఎల్‌వీ రమేష్, పంచాయతీ కార్యదర్శి అల్లెయ్య, ఉపాధ్యాయులు శేషారావు, సీహెచ్ కోటేశ్వరావు, ధనలక్ష్మి పాల్గొన్నారు.

పొగాకు గ్రేడింగ్ పరిశీలన

ఒంగోలు సెంట్రల్: పొగాకు తోటలు, గ్రేడింగ్‌ను క్షేత్ర మిత్ర బృందం (ఎఫ్ఎఫ్‌టీ) వారు పరిశీలించి రైతులకు తగిన సూచనలు చేశారు. ఒంగోలు-2 వేలం కేంద్రం పరిధిలోని వెంకట రాజు పాలెం, త్రోవగుంట, చదల వాడ, ఓబన పాలెంలో అవగాహన కల్పించారు. పొగాకు తోటల్లో పొగ మల్లె, ఆకుముడుత, పచ్చపురుగు నివారణపై వివరించారు. వేలం నిర్వహణాధికారి కోవి రామక్రిష్ణ, ఆర్ఎంఓ ఎ.ఎస్ తులసి పాల్గొన్నారు.

ఆటల పోటీలకు గ్రౌండ్ పరిశీలన

కొత్తపట్నం: ఈ నెల 10న మండల స్థాయిలో జరగనున్న ఆడుదాం ఆంధ్ర ఆటల పోటీలకు గ్రౌండ్‌ను ఎంపీడీవో డాక్టర్ పి.సుజాత, ఈవోఆర్డీ ఏ.బాలచెన్నయ్య, పీడీలు సోమవారం పరిశీలించారు. మండల పరిషత్ కార్యాలయం వెనుక వైపు ఉన్న వైఎస్సార్ క్రీడా ప్రాంగణాన్ని పరిశీలించారు. గ్రౌండ్‌లో ముళ్ల మండీలు, పిచ్చి మొక్కలు, చిల్ల చెట్లు తొలగించాలని పీడీలను ఆదేశించారు. ట్రాక్టర్‌తో మిట్ట, పల్లాలను చదును చేయాలన్నారు. రోలర్‌తో లెవలింగ్ చేయాలని వివరించారు. ప్రతి టీంలో క్రీడాకారుల ప్రతిభను గుర్తించి నియోజకవర్గ స్థాయికి ఎన్నిక చేయాలని ఆదేశించారు. ఈ నెల 10 ప్రారంభమై 23 నాటికి ముగించాలని కోరారు. ఈవోఆర్డీ ఏ.బాలచెన్నయ్య, పీడీలు తదితరులు పాల్గొన్నారు.


గ్రౌండ్‌ను పరిశీలిస్తున్న సుజాత, పీడీలు

అంబరాన సంక్రాంతి సంబరాలు


చీమకుర్తి జెడ్పీ గరల్స్ హైస్కూలులో సంక్రాంతి ముగ్గులను పరిశీలిస్తున్న ఎంఈఓ-1,2, హెచ్‌ఎం, టీచర్‌లు


భోగి మంటల చుట్టూ నృత్యాలు చేస్తున్న లాయరుపేట నారాయణ సీఓ అండ్ ఒలింపియాడ్ స్కూల్ విద్యార్థినులు

చీమకుర్తి: ప్రభుత్వ పాఠశాలలకు సంక్రాంతి పండగ సందర్భంగా సోమవారం చివరి పనిదినం కావడంతో ముందుగానే విద్యార్థులతో కలిసి సంక్రాంతి సంబరాలను నిర్వహించారు. పి.నాయుడుపాలెం జిల్లా పరిషత్ హైస్కూలులో ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి. ముగ్గుల పోటీలను ఎంఈఓ-1, 2 ఎస్.వెంకటేశ్వరరెడ్డి, కె.శివాజీతో పాటు హైస్కూలు హెచ్‌ఎం జి.వీరాస్వామి పరిశీలించి విజేతలుగా నిలిచిన వారికి బహుమతులను అందించారు.

ఒంగోలు: స్థానిక సంతపేటలోని ఆర్కిడ్స్ పాఠశాలలో సంక్రాంతి సంబరాలకు ఒంగోలు అర్బన్ డెవలప్‌మెంట్ అథారిటీ ఛైర్మన్ సింగరాజు మీనా వెంకట్రావు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. భోగిమంటలు, చిన్నారులకు భోగిపళ్లు పోయడం, హరిదాసు కీర్తనలు, కోడిపందేలు ఇలా పండగ నేడేనా అన్నట్లుగా కార్యక్రమాలను నిర్వహించారు. కరస్పాండెంట్ అజయ్‌కుమార్, హెడ్మాస్టర్ శ్రీదేవిరెడ్డి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

లాయరుపేట నారాయణ సీఓ అండ్ ఒలింపియాడ్‌లో..

స్థానిక లాయరుపేటలోని నారాయణ సీవో అండ్ ఒలింపియాడ్ పాఠశాలలో ప్రిన్సిపాల్ సయ్యద్ నాగూర్ వలి మాట్లాడారు. చిన్నారులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి. నారాయణ స్కూల్స్ ఏజీయం పెద్దిరెడ్డి, ఆర్ఐ శ్రీనివాసులు పాల్గొన్నారు.

బీఆర్ ఒలింపియాడ్‌లో..

స్థానిక రాంనగర్‌లోని బీఆర్ ఒలింపియాడ్ ఉన్నత పాఠశాలలో ప్రిన్సిపాల్ కడివేటి దిలీప్‌కుమార్‌రెడ్డి మాట్లాడుతూ పల్లెల్లో పండగ సంప్రదాయం ప్రత్యేకంగా కనిపిస్తోందన్నారు.

భాగ్యనగర్ నారాయణ ఒలింపియాడ్‌లో..

స్థానిక భాగ్యనగర్ నారాయణ ఒలింపియాడ్ స్కూలులో సంక్రాంతి సంబరాలు అంగరంగ వైభవంగా జరిగాయి. ఏజీయం పెద్దిరెడ్డి, ప్రిన్సిపాల్ వేదవతి పండగ ప్రాముఖ్యతను చిన్నారులకు వివరించారు. భోగిమంటలు, రంగవల్లుల పోటీలు, గాలిపటాల పోటీలు, భోగిపళ్లు, పొంగలి కార్యక్రమాలతో మినీ పల్లెటూరి వాతావరణాన్ని సృష్టించారు.

కేరళ హైస్కూలులో..

స్థానిక కోటవీధిలోని కేరళ హైస్కూలులోను సంక్రాంతి సంబరాలను రాజు మాస్టారు ప్రారంభించారు. కరస్పాండెంట్ శిబి మైకేల్ తదితరులు బహుమతులు అందించారు. ప్రిన్సిపాల్ సైమా శిబి పాల్గొన్నారు.

కొత్తపట్నం: ఎస్ఆర్ గ్రూపు ఆఫ్ స్కూల్స్‌లో రంగాయపాలెం సర్పంచ్ గాలి స్వరూప భర్త గాలి ముసలారెడ్డి, సీనియర్ ఉపాధ్యాయుడు రాజు ప్రారంభించారు. ఎస్ఆర్ గ్రూపు స్కూల్స్ ఛైర్మన్ ములకా రామిరెడ్డి, ప్రిన్సిపాల్ రత్నకుమారి, అకడమిక్ ఇన్‌చార్జ్ మంజుల పాల్గొన్నారు.


బీఆర్ ఒలింపియాడ్ స్కూల్‌లో కోడిపందేలు


ఆర్కిడ్స్ పాఠశాలలో సంక్రాంతి సంబరాలను ప్రారంభిస్తున్న సింగరాజు మీనా వెంకట్రావు


కేరళ ఉన్నత పాఠశాలలో భోగిమంటలు


భాగ్యనగర్ నారాయణ స్కూలులో బొమ్మల కొలువు


భోగిపళ్ళు పోస్తున్న రామిరెడ్డి, ముసలారెడ్డి, రాజు, రత్నకుమారి, ఉపాధ్యాయులు

ఘనంగా సరస్వతి స్వామి జయంతి

ఒంగోలు మెట్రో: స్థానిక ధీరజ్ హాస్పిటల్ దగ్గర కంచి పరమాచార్య ధార్మిక సేవా సమితి వారి ఆధ్వర్యంలో నేటి ఉదయం మహా స్వామి వారి ఆరాధన ఉత్సవాల్లో భాగంగా ఉదయం మహాన్యాస పూర్వక రుద్రాభిషేకం గోపూజ కార్యక్రమం నిర్వహించి అనంతరం శ్రీ సుదర్శన లక్ష్మీ నరసింహ హోమం, దత్త హోమం పూర్ణాహుతి కార్యక్రమం నిర్వహించారు. మధ్యాహ్నం అన్న సంతర్పణ కార్యక్రమం జరిగింది.

పింఛను రూ.3 వేలకు పెంచిన సీఎం జగన్

చీమకుర్తి: సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి 2019 ఎన్నికల ప్రచారంలో ఇచ్చిన మాట ప్రకారం పింఛన్లను రూ.3 వేలకు పెంచారని జిల్లా పరిషత్ ఛైర్‌పర్సన్ బూచేపల్లి వెంకాయమ్మ అన్నారు. ఎన్నికల సమయంలో రూ.2 వేలు ఉన్న పింఛను ఏడాదికి రూ.250 లెక్కన పెంచుకుంటూ ఐదో ఏడు వచ్చే నాటికి రూ.3 వేలుగా చేశారన్నారు. నూతనంగా మంజూరైన 92 పింఛన్లతో పాటు అందరికీ రూ.3 వేలు చొప్పున వెంకాయమ్మ చేతుల మీదుగా అందించారు. రానున్న ఎన్నికల్లో వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని మళ్ళీ సీఎంగా చేసుకునేందుకు పింఛనుదారులంతా అండగా నిలవాలని విజ్ఞప్తి చేశారు. ఎంపీపీ యద్దనపూడి శ్రీనివాసరావు, జెడ్పీటీసీ వేమా శ్రీనివాసరావు, మున్సిపల్ ఛైర్‌పర్సన్ గోపరపు రాజ్యలక్ష్మి, వైఎస్సార్ సీపీ మండల కన్వీనర్ పమిడి వెంకటేశ్వర్లు, పట్టణ కన్వీనర్ క్రిష్టిపాటి శేఖరరెడ్డి, గోపురపు చంద్ర, ఎంపీడీఓ కె.రాఘవేంద్ర, స్థానిక కౌన్సిలర్‌లు, ఎంపీటీసీ, సర్పంచ్‌లు, పార్టీ నాయకులు పాల్గొన్నారు.


పింఛన్లను అందిస్తున్న జెడ్పీ ఛైర్‌పర్సన్ బూచేపల్లి వెంకాయమ్మ

సొంత నిధులతో పెన్షన్ అందజేత

మద్దిపాడు: సాంకేతిక సమస్య వల్ల ఓ వృద్ధురాలికి పెన్షన్ రాకపోవడంతో ఎంపీపీ తన సొంత డబ్బు పెన్షన్‌గా పంపిణీ చేయడానికి సిద్ధపడ్డారు. ఇనమనమెళ్లూరు గ్రామానికి చెందిన 80 సంవత్సరాల వృద్ధురాలు రహమత్‌బీకి ఆమె సమస్య తీరేవరకూ అందించడానికి ముందుకు వచ్చిన ఎంపీపీని గ్రామస్తులు అభినందించారు. గత టీడీపీ ప్రభుత్వంలో కూడా వైఎస్సార్ సీపీ సానుభూతి పరులు అన్న నెపంతో ఆపార్టీ నాయకులు ఇనమనమెళ్లూరు ఎస్సీ కాలనీలో ఓ వృద్ధురాలికి పెన్షన్ రాకుండా చేసినప్పుడు కూడా వాకా కోటిరెడ్డి ఆమెకు పెన్షన్ పంపిణీ చేశార్చు.

పారిశుద్ధ్య పనుల్లో నిర్లక్ష్యం వద్దు

ఒంగోలు సబర్బన్: నగరంలో కాంట్రాక్ట్, ఔట్‌సోర్సింగ్ పారిశుద్ధ్య కార్మికులు సమ్మెలో ఉన్న నేపథ్యంలో నిర్లక్ష్యం వహించవద్దని సిబ్బందిని, అధికారులను ఒంగోలు నగర కమిషనర్ ఎం.వెంకటేశ్వరరావు ఆదేశించారు. సోమవారం నగరంలో జరుగుతున్న పనులను పర్యవేక్షించారు. పనుల పర్యవేక్షణకు డివిజన్ల వారీగా ప్రత్యేకంగా అధికారులను కేటాయించారు. కార్యాలయంలో కంట్రోల్ రూంను కూడా ఏర్పాటు చేశారు.

బహుముఖ ప్రజ్ఞాశాలి పొన్నూరు

ఒంగోలు మెట్రో: పాత్రికేయ, సాహిత్య, ఆధ్యాత్మిక, కళారంగాల్లో మూడు దశాబ్దాలుగా కృషి చేస్తున్న పొన్నూరు వెంకట శ్రీనివాసులు జిల్లాకే గర్వకారణమని పలువురు పేర్కొన్నారు. ఆయన ఆంధ్ర సారస్వత పరిషత్ ద్వారా పూర్ణకుంభ పురస్కారం అందుకున్న సందర్భంగా సోమవారం తిరుమల తిరుపతి దేవస్థానం ఆళ్వార్ దివ్య ప్రబంధ ప్రాజెక్టు ఉపన్యాసకులు నెమ్మాని సీతారామమూర్తి ఆధ్వర్యంలో భక్తులు ఘనంగా సత్కరించారు. గాంధీ రోడ్డు గీతా మందిరంలో జరిగిన కార్యక్రమంలో నెమ్మాని అభినందించారు.

సీఆర్‌పీలకు రూ.42 వేల ఆర్థిక సాయం

కొత్తపట్నం: ఎంఆర్‌సీలో పనిచేస్తున్న సీఆర్‌పీలకు యూటీఫ్ నాయకులు రూ.42 వేలు నగదును బహూకరించారు. కుటుంబ ఆర్థిక పరిస్థితులు ఇబ్బందిగా మారినందున యూటీఫ్ నాయకులు సోమవారం నగదును అందించారు. యూటీఎఫ్ రాష్ట నాయకుడు ఎస్‌వీ కొండారెడ్డి, ఎంఈవో-1 తులసి కుమారి, ఎంఈవో-2 పద్మావతి చేతులతో పంపిణీ చేశారు. ప్రభాకర్‌రెడ్డి, టీవీ రమణమూర్తి, కొప్పోలు హనుమంతరావు, పాల్గొన్నారు.

ప్రభుత్వ పాఠశాలల్లో ఆంగ్ల భాషా నైపుణ్యం

చీమకుర్తి: ఇంగ్లిష్ మీడియం అమలు చేయటం వలన ప్రభుత్వ పఠశాలల్లో ఆంగ్ల భాషా నైపుణ్యం పెరుగుతుందని ఎంఈఓ-2 కె.శివాజీ ధీమా వ్యక్తం చేశారు. సోమవారం దేవరపాలెం జెడ్పీహెచ్‌ఎస్‌లో నిర్వహించిన ఇంగ్లిష్ కార్నివాల్ కార్యక్రమంలో మాట్లాడారు. హెచ్‌ఎం భాస్కర్‌శాస్త్రిని అభినందించారు. అనంతరం ఇంగ్లిష్ టీచర్లు ఎస్.యామిని, ఎస్ఎల్ఎస్ పార్వతి, రాంబాబును శాలువాతో సత్కరించారు. మాజీ సర్పంచ్ సీహెచ్ వెంకటేశ్వరరెడ్డి, బొద్దికూరపాడు, పల్లామల్లి హెచ్‌ఎంలు పాలేటీ సుబ్బారావు, ఎస్.రాంబాబు పాల్గొన్నారు.

ఉపాధి పనులు చేపట్టాలి

ఒంగోలు టౌన్: గ్రామీణ ప్రాంతాల్లో కరువు నివారణ కోసం తక్షణమే ఉపాధి హామీ పనులను చేపట్టాలని ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట డిప్యూటీ కార్యదర్శి ఆర్. వెంకటరావు డిమాండ్ చేశారు. సంఘం రాష్ట కమిటీ పిలుపు మేరకు గ్రామీణ పేదల సమస్యలపై సోమవారం స్పందనలో జిల్లా అధికారులకు వినతి పత్రం అందజేశారు. 200 రోజులు పని కల్పించాలని, కొలతలతో పనిలేకుండా నిర్దిష్టమైన పనిగంటలను కేటాయించాలన్నారు. మేట్ల వ్యవస్థను మెరుగు పరచాలన్నారు.

ఎంపీ మాగుంటను సత్కరించిన తాటిపర్తి చంద్రశేఖర్


ఎంపీ మాగుంటను సత్కరిస్తున్న తాటిపర్తి చంద్రశేఖర్

ఒంగోలు: ఎంపీ మాగుంట శ్రీనివాసులురెడ్డిని వై.పాలెం వైఎస్సార్ సీపీ సమన్వయకర్తగా నియమితులైన తాటిపర్తి చంద్రశేఖర్ సత్కరించారు. సోమవారం ఒంగోలుకు చేరుకున్న ఆయన మాగుంట కార్యాలయంలో మాగుంటను కలుసుకుని సత్కరించారు.